

# మెహెర్‌బాబా అవతారతత్వం

దీవి సుబ్బారావు

# మెహెర్‌బాబా అవతారతత్వం

# మెహెర్‌బాబా
# అవతారతత్త్వం

దీవి సుబ్బారావు

MEHERBABA
AVATARA TATVAM

by
Deevi Subba Rao

© Deevi Subba Rao

First Published in 2013

For Copies:
Navodaya Book House
Opp. Arya Samaj Mandir, Kachiguda Cross Roads,
Hyderbad - 500 027.

Online Purchases & eBook:
www.kinige.com

Printed at:
Vipla Computer Services
Hyderabad

Price: ₹ 45

# మనవి

భగవంతుడు ఎవరు? అంటే సమాధానం చెప్పటం తేలిక. ఎవరి నమ్మకాన్ని బట్టి వారు వారి ఇష్టదైవం పేరు చెబుతారు. భగవంతుడు అంటే ఏమిటి? అని అడిగితే చెప్పటం కష్టం. చెప్పాలంటే తత్వం తెలియాలి. తత్వానికి సంబంధించిన మరికొన్ని మౌలిక ప్రశ్నలు వున్నవి. ఆధ్యాత్మికత అంటే ఏమిటి? ఏది నిజమైన మతం? ఎవరు సద్గురువు? ఏది నిజమైన సన్యాసం? మొదలైనవి. వీటికి సత్యదర్శనం చేసినవారు, సత్యమే తాము అయినవారు చెప్పినదే సరి అయిన సమాధానం అవుతుంది. అట్టివారు మెహెర్‌బాబా. వారి రచనలు అన్నీ ఇంగ్లీషులో వుండటం మూలాన ఆ భాషతో పరిచయం లేని తెలుగువారికి మెహెర్‌బాబా సత్యసందేశాన్ని అందించే వుద్దేశంతో ఈ వ్యాసాలు వ్రాయటం జరిగింది. వీటి అన్నింటికి మెహెర్‌బాబా రచనలు, వారిని గురించి వారి ప్రియశిష్యులు ఏరచ్ జెస్సవాలా వంటి వారు చెప్పినవి ఆధారంగా వున్నవి. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇవి పూర్వం అచ్చు అయినవి.

జిజ్ఞాసువులకు ఇవి ఏ మాత్రం ఉపకరించినా నా ఈ కృషి సార్థకమైనదని భావిస్తాను.

దీవి సుబ్బారావు

# దీవి సుబ్బారావు రచనలు

**కవితలు** : 1. వైశాఖ సముద్రం 2. హంసలదీవి
3. చిన్నప్పుడన్నీ ఆశ్చర్యమే 4. సూరీడు

**కథలు** : 1. కృపావర్షం 2. అడవి పాడింది

**నాటికలు** : 1. అర్థగౌరవం:
యోగవాసిష్ఠం, భారతం, యామునాచార్యులుచరిత్ర, కాళిదాసు, భారవి గురించిన కథలు ఆధారంగా రచించినవి.

**వ్యాసాలు** : మెహెర్‌బాబా అవతారతత్వం

**బాలసాహిత్యం** : అలీబాబా నలభై దొంగలు

**సంపాదకత్వం, పరిష్కరణ** : తత్వగీతం
పోతులూరి వీరబ్రహ్మం, ముదుమాల సిద్దయ్య, యాగంటి లక్ష్మప్ప, తదితరుల తత్వగీతాలు.

**అనువాదం :**

**1. మాటన్నది జ్యోతిర్లింగం** : బసవన్న, అక్క మహాదేవి, దేవర దాసిమయ్య, అల్లమ ప్రభు కన్నడ వచనాలకు తెలుగు అనువాదం

**2. నవనవం** : వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు, బుద్ధుడు సంస్కృత శ్లోకాలకు తెలుగు అనువాదం

**3. సూఫీ కవిత్వం** : మౌలానా జలాలుద్దీన్ రూమీ, రబియా, ఫరీవుద్దీన్ అత్తార్, హాఫిజ్ సూఫీ కవిత లకు తెలుగు అనువాదం

**4. పరమగీతం** : బైబిల్ ఓల్డ్‌టెస్ట్‌మెంట్‌లోని 'సాంగ్ ఆఫ్ సోలమన్'కు తెలుగు అనువాదం

**5. ధూళిగా మార్చే ప్రేమ పథం** : మెహెర్‌బాబా గజల్ కవితలకు తెలుగు అనువాదం

**6. ప్రాకృత గాథా సప్తశతి** : శాతవాహన చక్రవర్తి హాలుడు సంకలనానికి తెలుగు అనువాదం.

# విషయసూచిక


మెహెర్ బాబా ........................................ 9

మెహెర్‌బాబా అవతారతత్వం ........................................ 15

భగవదన్వేషణ ........................................ 18

దివ్య ప్రేమ ........................................ 21

భగవంతుడు అంటే ఏమిటి? ........................................ 24

నిజమైన మతం ........................................ 28

ఆధ్యాత్మికత అంటే ఏమిటి? ........................................ 30

ప్రార్థన ........................................ 32

భగవద్దర్శనం ........................................ 34

ఎవరు సద్గురువు? ........................................ 36

ఏది నిజమైన సన్యాసం? ........................................ 39

భగవంతుణ్ణి ప్రేమించటమంటే ఏమిటి? ........................................ 46

ఏది సత్యం? ........................................ 47

నిజాయితీ అంటే ఏమిటి? ........................................ 49

అవతార్ మెహెర్‌బాబా విశ్వసందేశం ........................................ 51

మెహెర్‌బాబా మౌనం ........................................ 53

మనోనాశం ........................................ 56

అమరతిథి విశేషాలు ........................................ 58

ప్రేమోన్మత్తులు ........................................ 62

ప్రేమ మధువు ........................................ 64

దేవుడే సమ్మె చేస్తే? ........................................ 66

సత్యమే జయిస్తుంది ........................................ 68

ఒక రాజ్యం యొక్క విలువ ఎంత? ........................................ 70

ఏం పొందినావు? అనికాదు.
ఏం పోగొట్టుకున్నావు? అనేది ముఖ్యం ........................................ 75

కోపం వచ్చినప్పుడు ఎందుకు గట్టిగా
అరుస్తూ మాట్లాడుతారు? ........................................ 77

జీవితంలో సమదృష్టి........................................ 79

# మెహెర్ బాబా

మెహెర్ బాబా భారతదేశంలోని పూనా పట్టణంలో 1894లో జన్మించారు, వారి తల్లిదండ్రులు జొరాస్ట్రియన్ మతస్థులు. తండ్రి మొదట్లో భగవత్ సాక్షాత్కారం కోసం అనేకమైన కఠినమైన నియామలు ఆచరించాడు. అప్పుడు అతనికి నిద్రలో ఒక వాణి వినిపించింది. “నీవు దేని కొరకైతే వెదుకుతున్నావో అది నీకు లభించే యోగ్యత నీకు రాసి పెట్టిలేదు. కాని నీకు పుట్టే కొడుకు దాన్ని సాధిస్తాడు” అని.

1894 ఫిబ్రవరి 25న ఈ భవిష్యవాణి, అతడికి కూమారుడు జన్మించటంతో నెరవేరింది. ఆ కుమారుడే మేర్వాన్ షెరియార్ ఇరాని, 1913 లో అతడు ఇంకా కాలేజీలో వుండగానే, అతడి జీవితంలో గొప్ప సంఘటన ఒకటి జరిగింది.

హజరత్ బాబా జాన్ అనే ఆమెను అతడు కలవటమే ఆ సంఘటన. ఆమె సనాతన ముస్లిం మహిళ. ఐదుగురు సద్గురువుల్లో ఒకరు (జీసస్ కాలంలో బాప్టిస్ట్ జాన్ ఐదుగురు సద్గురువుల్లో ఒకరు). బాబాజాన్ అతడికి భగవత్ సాక్షాత్కారం కలిగించింది. మానవ రూపంలో వున్న భగవంతుడుగా అతడు తనను తాను గుర్తుంచుకొనేట్లు చేసింది.

అతడి విశిష్ట వ్యక్తిత్వానికి ఆకర్షితులయి శిష్యులు అతడి దరి చేరటం ప్రారంభించారు. వాళ్ళే అతడికి మెహెర్‌బాబా అని పేరు పెట్టారు. మెహెర్ అంటే ‘దయగల’, బాబా అంటే ‘తండ్రి’ అని అర్థం.

ఉపాసిని మహారాజ్ అనే ఇంకో సద్గురువుతో గడిపిన తర్వాత 1921లో బాబా తన అవతార కార్యక్రమం మొదలుపెట్టారు. మొదట్లో వారు తమ శిష్యులకు ఆధ్యాత్మిక జ్ఞానం, నీతివంతమైన క్రమశిక్షణ, భగవత్ ప్రేమ ఆధారంగా నిస్వార్థ సేవతో కూడిన కఠిన జీవనాన్ని అలవర్చినారు.

తరువాత వారు అహమద్‌నగర్ దగ్గర మెహెరాబాద్ అనే పేరుతో ఒక కాలనీ (నివాసం)ని నిర్మించారు. ఇక్కడే వారు బాలురకు ఉచితంగాఒక పాఠశాలను ప్రారంభించారు. ఆ పాఠశాలలో ‘జీవితంలో ఆధ్యాత్మిక విలువల్ని పాటించటం’అనే

విషయానికి ప్రాముఖ్యం ఇచ్చారు. ఇదేకాకుండా, ఉచిత వైద్యశాల, ఉచిత ఔషధశాల కూడా నెలకొల్పారు. బైట నుండి వచ్చిన బీదలకు ఇళ్ళు కట్టించి ఇచ్చారు. 'సేవలో ప్రావీణ్యత, (Mastery in servitude) అనేది అందరికీ ఆమోద యోగ్యంగా వున్నది.

ఆధ్యాత్మిక విషయ పరిజ్ఞానం నిత్యజీవితంలో ప్రతిఫలించనపుడు అది ఎందుకూ పనికి రానిదని బాబా అనేవారు. మెహెరాబాద్ దగ్గర పెరుగుతున్న ప్రాచ్య పాశ్చాత్య శిష్యబృందానికి స్వార్ధరహితంగా, ప్రేమతో ఏ విధంగాసేవచేయవచ్చో వారు ఉదాహరణ పూర్వకంగా నేర్పేవారు. కులం, మతం, సంఘంలో వున్న స్థాయి వీటి మీద ఆధారపడి ఎవరి మధ్య తేడాలు కల్పించబడేవి కావు. మెహెర్‌బాబా మీద వుండే ప్రేమవల్ల అందరూ ఒకటిగా కలిసిమెలిసి జీవించేవారు.

ఒకరోజు మెహెర్ బాబా వారి శిష్యులకు 1925 జూలై 10 నుండి తాను మౌనం పాటిస్తాను అని చెప్పారు. ఆ మౌనాన్ని వారు జీవితం చివరి దాకా పాటించారు. అయినప్పటికీ ఆ 44 ఏళ్ళ మౌనజీవనంలో వారు ఎంతో కృషి చేశారు. ఎల్లప్పుడు వారు వ్యక్తులతో, పెద్ద జన సమూహాలతో తమ భావాలను వెల్లడిస్తూనే వుండే వారు. వారు తమ సందేశాలను ఇంగ్లీషు అక్షరమాల వున్న చెక్క పలక ద్వారా గాని, ప్రత్యేకమైన చేతి సంజ్ఞల ద్వారా గాని తెలియజేసేవారు. వాటిని వారి శిష్యులు మామూలు భాషలోకి అనువదించేవారు.

వారు తమ మౌనానికి ఎలాంటి వివరణ ఇవ్వటానికి ప్రయత్నం చేయలేదు. 'నా మౌనం మాట్లాడకపోతే, మాటల ప్రయోజనం ఏముంది?' అని వారు అన్నారు. వారు ఇంకోటి కూడా అన్నారు. 'నిజానికి నేను ఎప్పుడూ మౌనంగా లేను. ప్రతి ఒక్కరి హృదయంలోను నిత్యం పలికే స్వరాన్ని నేనే'.

మెహెర్‌బాబా భారతదేశం అంతటా బాగా ప్రయాణం చేశారు. ఆ ప్రయాణాల్లో వారు ఆధ్యాత్మికంగా ఎత్తుకు ఎదిగిన ఎందరో సాధకులను, మస్తులను కలుసుకున్నారు. వారందరు భగవత్ ప్రేమలో మైమరచి వున్నవారు. బాబా భారతదేశం మారుమూల ప్రాంతాలకు రైలు, బస్సు, ఎడ్ల బండి మీదనే కాక కాలినడకన కూడా వెళ్ళినారు. అట్లా వారు దాదాపు ఇరవై వేల మైళ్ళు తిరిగినారు. ఆ సమయంలో వారు కుష్ఠు రోగులకు స్నానాలు చేయించటం, వేల మంది బీదల పాదాలు కడగటం, వాళ్ళకు

తిండి గింజలు, బట్టలు, డబ్బులు ఇవ్వడం చేశారు. తామెవరో బయటి వారికి తెలియకుండా బాబా ఈ పై పనులన్నీ చేశారు. ఆ కాలంలో బాబా శిష్యులు వారిని తమ “పెద్దన్న”గా చెప్పేవారు.

తమ జీవితంలో వారు కొన్ని కొన్ని సమయాల్లో వందల వేల జనాన్ని తమ వద్దకు దర్శనార్థం రానివచ్చేవారు. వారు చెప్పేవారు “ఏ మాత్రం ప్రాధాన్యంలేని మూడు విషయాలు ఏమిటి అంటే 1. నాకు దండలు వేయటం, 2. నాకు నమస్కరించటం, 3. నన్ను పొగుడుతూ పాటలు పాడటం” “నన్ను నిజంగా దర్శించడం అంటే, మీ నివాసం నాలో చూడటం, నన్ను ప్రేమించటం”.

ఇంకొక సందర్భంలో వారు హటాత్తుగా ప్రకటించారు, “ఈ పూలదండలు, పళ్ళు, నైవేద్యాలు నాకు ఎందుకు తెస్తున్నారు? నేను కోరుకున్నది ఏ ఒక్కరూ ఎందుకు తీసుకురావటం లేదు?”

జనసమూహం మధ్యలో నుండి ఒకాయన అన్నాడు, “బాబా, నీవు ఏమి కోరుకుంటున్నావు?” అందుకు బాబా సమాధానం చెప్పారు. “భగవంతుడు పరిపూర్ణుడు. భగవదవతార పురుషుడు పరిపూర్ణత్వం మూర్తీభవించినవాడు. నాకు మీరు సమర్పించవలసింది మీలో వున్న లోపాల్ని”.

బాబా చాలాసార్లు పశ్చిమదేశాలు పర్యటించారు. పశ్చిమదేశాలకు మొదటి యాత్ర 1931లో అయితే చివరిది, పదమూడవది 1958 లో. 1958 లో వారు మళ్ళీ అమెరికా, ఆస్ట్రేలియా సందర్శించారు. అమెరికాకు వారు ఆరుసార్లు, ఆస్ట్రేలియాకు రెండుసార్లు వెళ్లారు. ఆస్ట్రేలియా యాత్రలు వారి మిగతా యాత్రల లాగానే వున్నవి. వారు ఎలాంటి హడావిడి, ఆర్భాటం లేకుండా వచ్చేవారు. వచ్చిన ప్రతిసారి కొద్దిరోజులు వుండి, ఎలాంటి హడావిడి, ఆర్భాటం లేకుండా తిరిగి వెళ్ళేవారు. ప్రచారాన్ని వారు ఎప్పుడూ కోరలేదు. వారు అన్నారు. “మీ హృదయాల్లో ప్రేమ బీజం నాటటానికి నేను వచ్చాను. పైకి కన్పించే భిన్నత్వం అనే మాయను మీరు మీ జీవితంలో అనుభవిస్తున్నప్పటికీ, ప్రేమ ద్వారా అందరం ఒకటే, అంతా ఒకటే, అనే భావన ప్రపంచంలోని అన్ని జాతుల్లో, మతాల్లో, కులాల్లో తీసుకురావటం జరుగుతుంది.”

1949లో మొదలు పెట్టి రెండేళ్ళు మెహెర్‌బాబా వారి అనుచరులతో కలిసి భగవంతుని మీద పూర్తి భారం వేసి ఎట్లా జీవించాలో చేసి చూపించారు. భారతదేశం అంతా తిరుగుతూ, భిక్ష ద్వారా లభించిన దాన్ని తింటూ గడిపారు. ఈ "కొత్త జీవితం" గురించి బాబా ఒకసారి ఇలా చెప్పారు, "దానికి అంతంలేదు. అసత్యాన్ని, ద్వేషాన్ని, క్రోధాన్ని, స్వార్ధాన్ని, కామాన్ని పూర్తిగా వదిలివేసిన వారి ద్వారా అది జీవించి వుంటుంది. పూర్తిగా భగవంతుడు ఒక్కడి మీదనే ఆధారపడ్డ వారి ద్వారా, ప్రేమ కొరకు మాత్రమే భగవంతుని ప్రేమించే వారి ద్వారా అది జీవించి వుంటుంది."

మెహెర్‌బాబా సామాన్య జీవితం గడిపారు. పెండ్లి చేసుకోలేదు. కొద్దిగా తినేవారు. ఏకాంతంలో ఎక్కువ దినాలు గడిపేవారు. తరచుగా పూర్తి ఉపవాసం గాని, సగం ఉపవాసం గాని నెలల తరబడి వుండేవారు. అయినా వారు ఇతరులకు ఈ విషయాల్లో ఎలాంటి నిబంధనలు విధించలేదు. బాహ్య సన్యాసం వల్ల ఎక్కువ వుపయోగం లేదని చెప్పేవారు. భగవంతుని చేరుకొనే మార్గంలో అక్కరకు వచ్చేవి నిజాయితి, నిజమైన ఆంతరిక సన్యాసం. ఆంతరిక సన్యాసం అంటే అన్ని రకాల స్వార్థాన్ని విడనాడటం. వారికి ఏ ఆస్తి లేదు. బీదలకు, రోగులకు ఇచ్చేటప్పుడు తప్ప వారు ఏనాడూ డబ్బు అంటుకోలేదు. ఆచారాలు, కర్మకాండలు వారు ఎప్పుడూ పట్టించుకోలేదు. హృదయంలో జరిగే ప్రార్థననే భగవంతుడు వింటాడు అని నొక్కి చెప్పేవారు.

వారు వీరు అనే తేడా లేకుండా వారు అందరితో కలిసి తిరిగేవారు. వాళ్ళ ఆటపాటలకు, వాళ్ళ హాస్య సంభాషణలకు, కథలకు ఎంతో సంతోషించేవారు. ఆధ్యాత్మికత అంటే జీవితంలో 'అన్నీ కలుపుకొని' అని వారు పదే పదే రుజువు చేసేవారు. ఆధ్యాత్మికత అంటే జీవితం నుండి వేరు పడటం కాదు, జీవితాన్ని ప్రేమతో ఆలింగనం చేసుకోవటం, అన్నింటిలోను నిగూఢంగా వున్న ప్రాముఖ్యాన్ని వెలికి తీయటం అని చెప్పేవారు. ఫలితంగా వారు అన్ని రంగాల నుండి అనుయాయుల్ని ఆకర్షించారు. వారిలో వివాహితులు, అవివాహితులు, ధనవంతులు, బీదలు, చదువుకున్నవారు, చదువుకోనివారు, ప్రాక్ దేశీయులు, పశ్చిమ దేశీయులు వున్నారు.

బాబా మీద విశ్వాసం వుండటం, లేకపోవటం అనే దానితో సంబంధం లేకుండా

ప్రజలు వారి నిరాడంబరతకు, సంతోష స్వభావానికి, దయతో కూడిన ప్రేమకు ఆకర్షితులయ్యేవారు. ఈ గుణాలన్నీ బాబానుండి సహజంగా నిరంతరంగా ప్రవహించి వచ్చేవి.

వారి ప్రేమ అన్ని హద్దుల్ని చెరిపేసేది. వారిని ఆరాధించటానికి వచ్చే జన సముహానికి బాబా చెప్పేవారు. "నీ వూపిరి కంటే కూడా నేను మీకు దగ్గర వాడిని. నన్ను గుర్తుంచుకోండి. నేను మీతో వున్నాను. నా ప్రేమ మీకు దారి చూపిస్తుంది." వారు ఎక్కువసార్లు చెప్పేవారు, "నేను ఇవ్వటానికి ఒక్కటే సందేశం వున్నది. దాన్నే నేను అన్ని యుగాలలో ప్రతి ఒక్కరికి పదే పదే చెబుతున్నాను. "దేవుణ్ణి ప్రేమించండి." బాబా సలహా ఇచ్చేవారు." మీ శాయశక్తులా ప్రయత్నించండి. దిగులు పడవద్దు. హాయిగా వుండండి. లోపల నుండి మీకు నేను సహాయం చేస్తాను." మనుషులు నిజంగానే బాబా సాన్నిధ్యంలో నిస్వార్ధ ప్రేమ, విశాలత్వాన్ని గ్రహించేవారు.

1952లో అమెరికాలో ఒకసారి, 1956లో భారతదేశంలో ఇంకోసారి బాబాకి కారు ప్రమాదాలు జరిగినవి. వాటివల్ల బాబాకు శారీరక వ్యాధులు ప్రబలుతూ వచ్చినవి. అయినప్పటికీ వారు 1962లో పూనాలో, ప్రాక్, పశ్చిమదేశాల నుండి వేల మందిని సమావేశ పరిచారు. ఈ వేల మంది కూడిన సమావేశానికి వారు చెప్పారు. "ప్రపంచంలోని అన్ని మతాలు భగవంతుడు ఒక్కడే అని, అతడే సమస్త సృష్టికి కర్త అని చెప్తున్నవి. ఆ సృష్టి కర్తను నేనే. ప్రజలందరికీ నేను గుర్తు చెయ్యటానికి వచ్చాను. ఒక తండ్రి బిడ్డల్లా వారు భూమ్మీద జీవించాలి. నా కరుణ వారిని మేల్కొలుపుతుంది. వారు అందరూ ఒక్కటే, రెండు కాదు. అన్ని విభేదాలు, విరోధాలు, ద్వేషాలు వారి అజ్ఞానం ఆడించే బొమ్మలాటలు మాత్రమే."

1962లో ఈ ప్రాక్ పశ్చిమ సమావేశం తరువాత, బాబా ఎక్కువ సమయాలు పూర్తి ఏకాంత వాసంలో గడపటం చేశారు. ఒక సమయంలో బాబా సందేశాన్ని వ్యాప్తి చేయటానికి ప్రయత్నించే వారు కొందరు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయేవారు. "మెహెర్‌బాబా ఎవరు?" అనేది అ ప్రశ్న. అలా అడిగిన వారికి వారు "బాబా మానవరూపంలో వున్న భగవంతుడు". అనీ, "బాబా అవతార పురుషుడు" అనీ, "బాబా ఉన్నతోన్నతుడు", అనీ పలువిధాలుగా సమాధానం

చెప్పేవారు. కాని వీటిలో ఏ ఒక్క సమాధానం ప్రశ్న అడిగిన వారిని సంతృప్తి పరచలేకపోయేది. అపుడు వారు బాబాను అడిగారు, తాము ఏమని చెప్పాలి? అని. దానికి బాబా చెప్పారు. "వారితో చెప్పండి, ఆ ప్రశ్నను వారిలో ప్రేరేపించిన వాడిని నేనే. అన్నిటిలోను వున్న మూలతత్వాన్ని."

1968 లో బాబా చెప్పారు "నా కార్యం నూటికి నూరుపాళ్ళు నెరవేరింది" అని.

1969 జనవరి 31న బాబా భౌతిక కాయాన్ని విడిచిపెట్టారు.

అప్పటి నుండి, వేలకు వేల జనం భారతదేశంలోని మహారాష్ట్రంలోని అహమ్మద్ నగర్ దగ్గరలో వున్న మెహరాబాద్‌లోని బాబా సమాధి వద్దకు యాత్రగా వస్తున్నారు. రాను రాను ప్రపంచం అంతటిలోను అధికాధిక జనం వారిని తమ దివ్య ప్రియతమునిగా తమ రక్షకుడిగా అంగీకరిస్తున్నారు. తమ నిత్యజీవితంలో వారు వెదికే శాశ్వత సత్యాన్ని బాబాలో వారు కనుగొంటున్నారు. వారు బాబా మాటలు గుర్తుకు తెచ్చుకొంటున్నారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1443**

* * *

**Read other books of Deevi Subbarao @**

http://kinige.com/kbrowse.php?via=author&id=314